

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 20 | జూలై | 2025 | పేజీలు : 21






## మోదీ అభివృద్ధికి ప్రతిరూపమే
# కాజీపేట ఫ్యాక్టరీ

- కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక మెగా ఫ్యాక్టరి
- 2026 నాటికి యూనిట్ లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రారంభం
- 500 కోట్ల తో పరిశ్రమ ఏర్పాటు
- రైల్వే కోచ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరి ప్రజల కలను సాకారం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీదే
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- తెలంగాణ లో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి
- బీఆర్ఎస్ పాలన లో వరంగల్ ఎయిర్ పోర్ట్ పై సీఎం కేసీఆర్ కు అనేక సార్లు లిఖిత పూర్వకంగా విన్నవించాం
- సేకరించిన సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీకి అప్పగిస్తే వరంగల్ ప్రజలకు విమాన సౌకర్యం
- కాజీపేట యూనిట్ ద్వారా సుమారు 3వేల మందికి ప్రత్యక్షంగా , పరోక్షంగా వేలాది మందికి ఉపాధి
- బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 19, మేజర్ న్యూస్....

కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక మెగా ఫ్యాక్టరీగా రూపుదిద్దుకుంటుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు లతో కలిసి కాజిపేట కు వచ్చి కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరి లో జరుగుతున్న యూనిట్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కాజిపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. 2026 నాటికి యూనిట్ లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఇక్కడ రైల్వే కోచ్ లు, ఇంజన్లతో పాటు మెట్రో రైళ్ల తయారి, డిజైన్ పనులు కూడా జరుగుతాయన్నారు. 500 కోట్లతో పరిశ్రమ మిగతా 2లో..

## చోటా గజదొంగ కేటీఆర్

- 18 నెలల్లో మేము చేసింది ఏంటో తెలంగాణ యావత్ ప్రజానీకానికి తెలుసు
- చట్టాన్ని నమ్ముకున్నాం కాబట్టే మేము చట్టపరంగా వస్తున్నాం
- మీరు చేసిన తప్పులకు తప్పకుండా జైలుకు పోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు




7 లో

## సర్కార్ స్కూల్లో సంతకం ప్రైవేట్ స్కూల్లో తతంగం

సంతకాలు పెట్టి - బడికి డుమ్మా కొట్టిన ప్రభుత్వ టీచర్లు



2 లో

## సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెల ఆధునీకరణ

సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష



ములుగు, సూర్యప్రతినిధి జులై 19 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల మహా జాతర తేదీల నేపథ్యంలో అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేసేందుకు మంత్రి సీతక్క సచివాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు భక్తుల మనోభావాలు పూజారుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సంప్రదాయాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తల్లుల గద్దెల ఆధునీకరణ చేసేందుకు సమీక్ష నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ మిగతా 2లో..




# మోదీ అభివృద్ధికి ప్రతిరూపమే కాజీపేట ఫ్యాక్టరీ



మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు జరుగుతుందన్నారు. రైల్వే కోచ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరి అనేక సంవత్సరాల ప్రజల కల అని, ఆ కలను సాకారం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోది కే దక్కుతుందని తెలిపారు. బహుళ రకాల రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ కార్యకలాపాలు ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్ట్ పురోగతి పై మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

## యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



కాజిపేట రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మంది కి ప్రత్యేక్షంగా ఉద్యోగాలు, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తాయని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రైల్వే శాఖ మంత్రి తో పనులను పరిశీలించిన అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ ఉందని మాజీ ప్రధాని పివి నరసింహారావు హయాంలో కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయన్నారు. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి అయిన తరువాత కాజి పేట లో రైల్వే ఇంజన్లు, కోచ్ లు, వ్యాగన్లు తయారి పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీసుకొని ప్రధాని మోదీ మంజూరు చేశారన్నారు. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి భూమి పూజ చేశారని తెలిపారు. నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారనడానికి ఇది మరో సాక్ష్యమన్నారు. తెలంగాణ లో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుందని , వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ది కూడా అందులో భాగమేనన్నారు. ముఖ్యంగా వరంగల్ లో ఎయిర్ ఫోర్ట్ అవసరం ఎంతో ఉందని గత బీఆర్ఎస్ పాలన సమయంలో ముఖ్య మంత్రి కేసీఆర్ కు అనేక సార్లు లిఖిత పూర్వకంగా విన్నవించామని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఇదే విషయం పై విన్నవించామని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ వినిస్ట్రికి అప్పగిస్తే వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యం కలుగుతుందన్నారు. వరంగల్ లో రింగ్ రోడ్ లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసిందని, టెక్స్ టైల్ ఇండస్ట్రిని మంజూరు చేసినట్లు తెలిపారు. వెయి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్దరించడం జరిగిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఏం ఇచ్చారు, బిజేపి ఏం తెచ్చింది అని కొందరు ప్రశ్నిస్తున్నారని అలాంటి వారు తమ కళ్లు తెరిచి చూడాలని, చెవులుంటే వినాలన్నారు. మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూడాలని కోరుతున్నట్లు





తెలిపారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్వయంగా కాజిపేట కు వచ్చి రైల్వే మాన్యుఫాక్చరింగ్ పనులను పర్యవేక్షించారని ఆయన రైల్వే అభివృద్ధి పై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. వందే భారత్ రైళ్లు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి , రైల్వేల విస్తరణ వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అశ్విని వైష్ణవ్ తెలంగాణ రైల్వేల ముఖ చిత్రాన్ని మారుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజల తరుపున , తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున ప్రధాని నరేంద్ర మోదీకి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, బిజేపి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెల ఆధునికరణ

## సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష

మొదటి పేజీ తరువాయి..

ఆధునీకరణ పనులపై రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, ఆలయ పూజారులు, నిపుణులు. పూజారుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం. ఆదివాసీ గిరిజన సంస్కృతి, సమ్మక్క సారలమ్మ ల తెగువ ఉట్టిపడేలా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయం. అమ్మల గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ పరిసరాల్లో ఆధునీకరణ పనులు. పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, మీడియా కోసం అదనపు వసతులు కల్పించేలా ప్రతిపాదనలు.

# సర్కార్ స్కూల్లో సంతకం ప్రైవేట్ స్కూల్లో తతంగం

### సంతకాలు పెట్టి - బడికి డుమ్మా కొట్టిన ప్రభుత్వ టీచర్లు

### డోర్నకల్ ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి

### డీఈఓ కు వినతిపత్రం అందించిన డిఎస్ఎఫ్ఐ నేతలు సాయి కుమార్, సూర్య ప్రకాష్

### శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ

డోర్నకల్ జులై19: మేజర్ న్యూస్ (సూర్య): అనుమతులు లేకుండా ఒక ప్రైవేట్ పాఠశాలలో ప్రైవేట్ కార్యక్రమానికి అనుమతులు పొందకుండా వెళ్లిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్,సూర్య ప్రకాష్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి డోర్నకల్ మండల పరిధిలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అనుమతులు లేకుండా వెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని,ఉపాధ్యాయులకు వత్తాస్సు పలుకుతున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఒకవైపు ప్రైవేట్ పాఠశాలలు వద్దు - ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదంతో కొన్ని గ్రామలు ప్రజలు స్వచ్ఛందంగా పనిచేస్తూ ఉంటే, డోర్నకల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదే కాకుండా ఇదే ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ కలిసి గ్రామంలో ప్రైవేట్ స్కూల్ బస్సులు



రానివ్వకుండా అడ్డుకుంటున్నారు చాలా సంతోషం, కానీ అదే ప్రైవేట్ స్కూల్ కి వెళ్లి ఒక పూట మొత్తం గడపడం దేనికి సంకేతమని అసలే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రావడానికి సముఖంగా లేని సమయంలో విద్యార్థులను గాలికి వదిలేసి ప్రైవేట్ స్కూల్లో మీటింగ్ కు వెళ్లడం ఏమిటంటే ప్రశ్నిస్తున్నారు.వారి వినతి స్పందించిన డిఈవో తక్షణమే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సందర్శించిన కేంద్ర మంత్రులు

### మంత్రులకు స్వాగతం పలికిన బీజేపీ కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయ చందర్ రెడ్డి

వరంగల్ జులై 19 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట్ లో ఏర్పాటు చేస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని (రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్) భారత రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి మంత్రులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ 160 ఎకరాలలో అభివృద్ధి చేస్తున్న ఈ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యున్నత స్థాయి నిర్మాణాలను కలిగి ఉండటమే కాకుండా సంవత్సరానికి 2,400 కు పైగా వ్యాగన్లను తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని,దాదాపు 70% నిర్మాణాలను పూర్తి చేసుకుందని అన్నారు.అందులో బాగంగా వాటిని పరిశీలించడానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక రైలు ద్వార సికింద్రాబాద్ నుండి కాజీపేట జంక్షన్ రైల్వే స్టేషన్ కి చేరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోస్ రెడ్డి ,వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ,రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లాలోని మండలల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా పలివేల్పులలోని ప్రాథమిక పాఠశాలను, రెండో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో కొత్తగా ఎంతమంది విద్యార్థులు చేరారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.







విద్యార్థులకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా రెండో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఏమేమి అందిస్తున్నారని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల శిక్షణ కేంద్ర బలోపేతానికి చర్యలు చేపట్టండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఇండోర్ స్టేడియంలో క్షేత్రస్థాయి లో పర్యటించిన కమిషనర్

### ఎంజీఎంలో ఎస్టిపి ప్లాంట్ పనితీరు పరిశీలన

వరంగల్ టౌన్, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: క్రీడాకారుల కు వివిధ క్రీడాంశాల్లో అందించే శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ఇండోర్ స్టేడియం తో పాటు ఎంజీఎం లో కొనసాగుతున్న ఎస్ టి పి కేంద్రాన్ని కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ఇండోర్ స్టేడియం ను సందర్శించి షటిల్ కోర్టులు, జిమ్ సెంటర్ , టేబుల్ టెన్నిస్ కోర్టు లను పరిశీలించి శిక్షణ అందిస్తున్న క్రీడలను డిఎఫ్ఓను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు స్టేడియం లో ఎంతమంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు, ఎంత రుసుము చెల్లిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మరింత శిక్షణ పొందే క్రీడాకారుల





సంఖ్యను పెంచి బలోపేతం చేయాలని కమిషనర్ సూచించారు. ఆయా క్రీడలలో శిక్షణ ఇవ్వడానికి శిక్షకులను (కోచ్ లు) నియమించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ డిఎఫ్ఓను ఆదేశించారు. ఇదే ప్రాంతం లో కొనసాగుతున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం గా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంజీఎం లో 750 కే ఎల్.డి.సామర్థ్యం తో నిర్వహిస్తున్న మురికి నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని( ఎస్ టి పి) ప్రత్యక్షంగా పరిశీలించి మురికి,నీటి శుద్ధీకరణ ప్రక్రియను నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భం గా నీటి సేకరణ విధానం తోపాటు శుద్ధీకరణ ప్రక్రియ ను కమిషనర్ పరిశీలించారు. ప్లానిటోరియం లో కొనసాగుతున్న పునరుద్ధరణ సుందరీకరణ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎఫఓ శంకర్ లింగం ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ రాగి శ్రీకాంత్ ఏ ఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛత మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలి

### తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్

తొర్రూర్ జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య): స్వచ్ఛత మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు. శనివారం 100 రోజుల కార్యాచరణలో భాగంగా గత రెండు నెలల నుండి పేరుకుపోయిన సమస్యను ఈరోజు జెసిబి సహాయంతో సోమేశ్వర ఆటోమొబైల్ దగ్గర ఉన్న నాలాను డైవర్ట్ చేసి నాలా పారే విధంగా చేశామని అన్నారు. పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆటో లకు తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. వందరోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిబి డోజర్ సహాయంతో ఇప్పటికీ 12 వార్డ్ వరకు కంప్లీట్ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ స్వచ్ఛతకు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ జవాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి



### డిజిటల్, ఏఐ ద్వారా ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో బోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై 19, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. కురవి మండలంలోని ఏకలవ్య మోడల్





రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు, ప్రభుత్వ కల్పించిన డైట్ మెనూ ప్రకారం సుచి శుభ్రమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు,వసతి గృహంలోని పరిసరాలను నిత్యం సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు.పిల్లల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు, వినూత్నమైన డిజిటల్, ఏఐ ద్వారా ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో అభ్యసన సామర్థ్యాలు సాధించేలా అర్థవంతంగా బోధన చేయాలినీ తెలిపారు, కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్ విజయ, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే లక్ష్యం

### ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లాలో 48,524 మందికి లబ్ధి, 300 మె.టన్నుల బియ్యం పంపిణీ : కలెక్టర్ రాహుల్ శర్మ

### కొత్తపల్లిగోరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

కొత్తపల్లిగోరి (రేగొండ), జూలై 19 (సూర్య):తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నూతన రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా బలమైన సంకల్పంతో ముందుకెళ్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు పేర్కొన్నారు. శనివారం గోరి కొత్తపల్లిలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం ఒకే ఏడాది లోపే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కార్డులు ఇవ్వడం ప్రారంభించి ప్రభుత్వం ఎల్లపుడూ పేదల పక్షానే ఉంటుందని ఋజువు చేసింది. భూపాలపల్లి నియోజకవర్గంలో 5,967 నూతన కార్డులు, 10,349 అదనపు సభ్యుల జతచేసినందున 33,017 మందికి లబ్ధి చేకూరుతుంది. అలాగే అదనంగా 200 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కూడా పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. అలాగే కార్డుల ద్వారా పలు ధ్రువీకరణ పత్రాలు, ఆరోగ్య సేవలు, పథకాలకు చేరువ సాధ్యమవుతుందని ఆయన వివరించారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... జిల్లా మొత్తంలో 8,993 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయబడినాయి. 14,949 మంది అదనపు కుటుంబ సభ్యులు జత చేయడం ద్వారా మొత్తం 48,524 మందికి లబ్ధి చేకూరుతోంది. మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందజేస్తున్నాం. ప్రతి కార్డులో సభ్యునికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్ధారణ తర్వాత కార్డులు అందుతాయి అని తెలిపారు. అనంతరం







లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీఓ రాం ప్రసాద్ రావు, నాయకులు మండలాధ్యక్షుడు నర్సయ్య,సహకార సంఘం చైర్మన్ విజ్జన్ రావు, సంపత్ రావు,సుదన బోయిన ఓం ప్రకాష్ పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో ప్రత్యేక అధికారులు
# దృష్టి సారించాలి

## ఫుడ్,సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,జులై 19, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఫుడ్, సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.అందులో భాగంగా శనివారం ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రతి వసతి గృహానికి ఒక అధికారి నియమించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు.ప్రభుత్వం కల్పించిన డైట్ మెలో ప్రకారం పిల్లలకు రుచికరమైన పౌష్టిక ఆహారం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్, తదితర అన్ని సౌకర్యాలు అందుతున్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు.వసతి గృహాల పరిసర ప్రాంతాలలో ప్రతినిత్యం సానీటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య నివేదికలు పరీక్షలు నిర్వహించి సిద్ధం చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వసతి గృహాలలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. విద్య నైపుణ్యత పెంపొందించడం కోసం ప్రభుత్వం కల్పించిన డిజిటల్ క్లాసులు, ఏఐ ద్వారా విద్య బోధనలు వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అవన్నీ ప్రతి వసతి గృహాలు, విద్యాసంస్థలలో అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి తీసుకోవలసిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారు.పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని అవసరం అయిన చోట మానసిక నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని, తద్వారా పిల్లలు ఉన్నతమైన స్థాయిలో రావడం కోసం దోహదపడతాయని ఆయన సూచించారు,. జిల్లా స్థాయి అధికారులు అందరూ వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు.పై ఐదు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఏలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తనిఖీ చేసిన వివరాలు.. నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న,బయ్యారం మండల ప్రత్యేక అధికారి అజ్మీర శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి గూడూరు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, డోర్నకల్ మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి, మరిపెడ ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, కేజీవీబీ తొర్రూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ రవీందర్ రెడ్డి లు తనిఖీ లు చేశారు.















# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట



**మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టాలి**

**పేదరికం పోవాలంటే మహిళ చేతిలో డబ్బు ఉండాలి**

**రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ.26 వేల కోట్ల రుణాలు**

**కోటిమందిని కోటీశ్వరులను చేయడమే సీఎం లక్ష్యం**

**ఇందిరమ్మ ఇండ్లకు మహిళలే ఓనర్లు**

**ప్రజా ప్రభుత్వం.. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం**

**సంగెంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**ప్రతి మహిళ శక్తివంతంగా గ్రామాలలో ఎదగాలి**

**మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**





సంగెం, జులై 19 (మేజర్ న్యూస్ సూర్య ): మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండల కేంద్రంలోని శాంతి మండల మహిళా సమైక్య భవనం యందు మొదటి అంతస్తులో అదనపు గదుల నిర్మాణమునకు (8లక్షల ఎంపీ నిధులతో) వరంగల్ ఎంపీ కడియం కావ్య తో పాటు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. శాంతి మండల సమైక్యాలు గాయపు మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక పరకాల శాసనసభ్యుల చొరవతో శాంతి మండల సమైక్యకు అదనపు గదులు నిర్మాణానికి ఎంపీ ఫండ్స్ నుండి 8 లక్షల రూపాయలతో గదుల నిర్మాణ కు నిధులు కేటాయించడం జరిగిందని. వారికి ధన్యవాదాలు తెలుపుతూ బతుకమ్మలతో స్వాగతం పలుకుతూ శాలువాలతో ఎంపీ ఎమ్మెల్యేను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సంగెం మహిళా సమాఖ్యకు బస్ ను కొనుగోలు చేయడం ద్వారా నెలకు సుమారు 70వేల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని, నిధులు లేకున్నా ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.




### మహిళా పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు

### ఎంపీ కడియం కావ్య

మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ న్ను గజ గజవణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లుతో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు.మహిళలు అన్ని రంగంలో ముందుకు రావాలని గవర్నమెంట్ అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు, రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వీ హబ్ ద్వారా ఈ ప్రాంతం మహిళలకు నైపుణ్య అభివృద్ధి తో పాటు ఆర్థిక వనరులను అందించి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని తెలియజేశారు, మరికొద్ది రోజులలో అనుమతులు సంగెం మండలంలోని వీ హబ్ ప్రారంభించుకుంటామని తెలియజేశారు. ఇప్పటివరకు 4 బ్యాచ్లలో 170 మంది శిక్షణ పూర్తి చేసుకొని కొద్ది మంది ఉద్యోగం కూడా చేస్తున్నారని తెలిపారు. మహిళలందరూ కూడా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### మహిళలు శక్తివంతంగా ఎదగాలి

### కలెక్టర్ సత్య శారద

మహిళలు వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు మహిళలందరూ చైతన్యవంతం కావాలని, ప్రతి సంవత్సరం కూడా కొత్త కొత్త జీవనోపాదులు ఏర్పాటు చేసుకుంటూ వ్యాపార రంగంలో శక్తివంతంగా ఎదగాలని తెలిపారు, కార్యక్రమంలో డిఆర్డిఓ కౌశల్యదేవి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిపిఆర్ఈ ఇజ్జగిరి అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి తాహసిల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీవో రవీందర్ డిప్యూటీ డిఇ జ్ఞానేశ్వర్ డిపిఎం అనిల్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు సొల్లేటి మాధవరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చ నాగరాజు నరసింహ నాయక్ జనగాం రమేష్ శ్రీనివాస్ రెడ్డి నరహరి మాజీ ఎంపీపీ కళావతి ఏఈ అభిరామ్,ఏపీఎం కిషన్, మండల సమైక్య కార్యదర్శి కత్తి రాధిక కోశాధికారి రమ్య సీసీలు కుమారస్వామి ఏలియా కృష్ణమూర్తి సురేష్ రాజయ్య ఆఫీస్ సిబ్బంది కృష్ణ సుజాత వివో ఏలు సువర్ణ విజయ సుమతి ప్రభాకర్ మాధవి కృష్ణవేణి పాల్గొన్నారు

# తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన కల్పించాలి

### పరకాల ఆర్డిఓ కే. నారాయణ



పరకాల, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: వయోవృద్ధుల వివిధ రకాల అవసరాలు తీర్చేందుకు భారత ప్రభుత్వం తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007 అమలులోకి తీసుకొచ్చిందని ,ఈ చట్టం ద్వారా వయోవృద్ధుల ప్రాణానికి, ఆస్తులకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం నియమావళి 2011 పై అందరూ అవగాహన కలిగి ఉండాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి కే. నారాయణ అన్నారు. 'వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు' అంశంపై శనివారం పరకాల ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు రేపాల నరసింహారాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరకాల ఆర్డిఓ కే. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చట్టబద్ధత కలిగిన ఈ చట్టం నియమావళి ప్రకారం తల్లిదండ్రులు వయోవృద్ధుల ప్రాణానికి ఆస్తులకు సంరక్షణ, పోషణతో పాటు భరణం అడిగే హక్కు కల్పిస్తుందని అన్నారు. ఈ చట్టం అమలు చేయడంలో భాగంగా ఆర్డిఓ ఆధ్వర్యంలో పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థకు చెందిన ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పడిందని, దీని ద్వారా పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన వయోవృద్ధుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి వయోవృద్ధులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదుల నుండి ఇప్పటివరకు 26 కేసులు పరిష్కరించబడ్డాయని, మరో 24 కేసులు విడతలవారీగా పరిష్కరిస్తున్నామని ఆయన వివరించారు. ప్రతి బుధ, శని వారాల్లో ఫిర్యాదులు స్వీకరిస్తూ వారి పిల్లలకు నోటీసులు పంపి కౌన్సిలింగు ద్వారా తీర్పులు ఇవ్వబడుతున్నాయన్నారు. సమావేశానికి అతిథిగా విచ్చేసిన వయోవృద్ధుల సంక్షేమ సంస్థ విద్యారణ్యపురి హనుమకొండ అధ్యక్షులు, విశ్రాంత డిఎస్పి దామెర నర్సయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అందరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి ఆయన వివరించారు. పరకాల ఐసిడిఎస్ సిడిపిఓ స్వాతి మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 గురించి వివిధ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంస్థ పరకాల అధ్యక్షులు రేపాల నరసింహా రాములు మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ సంరక్షణ సాఫీగా జరగాలంటే వృద్ధులతో పాటు యువతీ, యువకులు, విద్యార్థులకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. 2017 సంవత్సరంలో ఏర్పడిన పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంస్థ చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన వివరించారు. హన్మకొండ సంస్థ ప్రధాన కార్యదర్శి తీరాల యుగంధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 గురించి వివరించారు. పరకాల ఆర్డిఓ ట్రిబ్యునల్ సభ్యులు భూషి ప్రభాకర్ రెడ్డి, కోడిపాక సమ్మయ్య, సుంకర రామన్న లతో పాటు వృద్ధ మిత్ర సభ్యులు ముదురుకోళ్ల సంపత్ వివిధ ఫిర్యాదుల పరిష్కారాల గురించి వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ సంస్థ సభ్యులు నరసయ్య, మార్క రవీందర్ గౌడ్, లక్ష్మీనారాయణతో పాటు పరకాల సంస్థ సభ్యులు ఎడ్ల సుధాకర్, రాఘవరెడ్డి, గుర్రం సదానందం, నర్సింగరావు, ఎస్ శ్రీనివాసాచారి, బి. మొగిలయ్య, ఏకు సారయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రాణి, ఆర్డీవో కార్యాలయ అసిస్టెంట్ శైలజలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**వసతి గృహాల అధికారులు సిబ్బంది విధులలో సమయ వేళలు పాటించి స్థానికంగా నివాసం ఉండాలి**

**వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలి**

**కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహనికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలి**

**జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూ సూర్య: వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామపంచాయతీ లోని పోస్ట్ మెట్రిక్ బీసీ హాస్టల్ ను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి అధికారి రవీందర్ తో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. వసతి గృహ నిర్వాహన తీరు ను పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. కొత్తగా చేరిన విద్యార్థుల పై దృష్టి పెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారికి ఇష్టమైన ఆట వస్తువులను తెప్పించి అహల్లాద వాతావరణన్ని సృష్టించాలన్నారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. వారికి ఆసక్తికరమైన పెయింటింగ్స్ సాంగ్స్ యోగ మెడిటేషన్ ఎక్ససైజ్ సూర్య నమస్కారాలు వంటివి అలవాటు చేయాలని తెలిపారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తను తొలగిస్తూ ఆహ్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయా లన్నారు. కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు.వసతి గృహాలన్నింటిలోనూ సంబంధిత వైద్య, పోలీస్ ,రెవెన్యూ, పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు నోటీస్ బోర్డుపై ప్రదర్శింప చేయాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.





# చోటా గజదొంగ కేటిఆర్

**బీజేపీ పార్టీకి బీ టీమ్ బి ఆర్ ఎస్ అని అందరికీ తెలుసు**

**దోచుకున్న డబ్బులకు సాక్ష్యాధారాలు ముందు ఉన్నాయి**

**మీ హయాంలో జరిగిన ఫోన్ ట్యాంపరింగ్ కేసులో ఆనాటి అధికారులు జైళ్లలో మగ్గుతున్నారు**




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: పదేళ్లలో చేసిన పాపాలకు శిక్షలు అమలు చేస్తే రాష్ట్రంలో ఉన్న జైళ్లు సరిపోవని,స్థాయిని మరచి మాట్లాడితే ఊరుకునేది లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టాన్ని నమ్మి వచ్చిన వారిమి కాబట్టే మీ పాపాలకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేచి చూస్తామని అన్నారు.పదేళ్లలో ప్రశ్నించడమే పాపంగా 54 కేసులు పెట్టారని పేర్కొన్నారు. మీ తప్పులకు జైలుకు పోయే రోజులు దగ్గర పడుతున్న క్రమంలో ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేస్తున్నాడని తెలిపారు. వారు చేసిన పాపాలకు, దౌర్జన్యాలకు, దోచుకున్న డబ్బులకు పూర్తి ఆధారాలు ఉన్నాయని త్వరలో ముందుకు వస్తాయని పేర్కొన్నారు.కెసిఆర్ హయాంలో పెద్ద పెద్ద రిపోర్టులను సైతం అవహేళన చేసిన దాఖలాలు సమాజంలో ఉన్నాయని తెలిపారు.బిఆర్ఎస్ హయాంలో నిర్మించి కాళేశ్వరంలో పనిచేసిన ఇరిగేషన్ అధికారుల ఇండ్లలో సోదాలు చేస్తే వందల కోట్ల విలువైన ఆస్తులు బయటికి వచ్చాయన్నారు.నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారని కెసిఆర్వరంగల్ మూడు రోజులు ప్రగల్భాలు పలికిన మాటలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయి అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలలో ఉచిత 200 యూనిట్ల విద్యుత్తు లేదా, ఉచిత బస్ లేదా, రైతు రుణమాఫీ లేదా, ఇందిరానగర్ ఇళ్లు లేవా అని ప్రశ్నించారు. అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను కళ్లుండి చూడలేని కబోది కేటిఆర్ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పై కేటీఆర్ మాట్లాడే భాష నీకంటే మాకు ఎక్కువ వస్తాయన్నారు.మేము భాష మాట్లాడితే మీరు ఇక్కడ ఉండరన్నారు.ప్రశ్నించే మీడియా వారిని ఇతరులను టార్గెట్ చేస్తూ దాడులు చేస్తున్నారని తెలిపారు. మీ అనైతిక నిర్ణయం వలన జిల్లా ముక్కలుగా ఏర్పడటం వలన ఈ రోజు జిల్లాలో ఉన్న మేధావులు జిల్లాలను కలపాలని వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యా అందించాలనే సంకల్పంతో హనుమకొండలో ఇంటి గ్రేటెడ్ మోడల్ పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుడితే 33 విద్యార్థి సంఘాలు స్వాగతిస్తుంటే ఒక్క సంఘం వ్యతిరేకిస్తుందని తెలిపారు. అభివృద్ధి పేరుతో పదేళ్లు మోసం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతి కోసం పాటు పడుతున్నది కాంగ్రెస్ అని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను పరిశీలించేందుకు కాజీపేట కు వచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుండి ప్రత్యేక రైలులో కాజీపేట రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.

## నేడు వంచనగిరిలో కోట మైసమ్మ బోనాలు బోనమెత్తనున్న మంత్రి కొండా సురేఖ

గీసుగొండ జులై 19 మేజర్ న్యూస్ (సూర్య) కొండా దంపతుల స్వగ్రామం వంచనగిరి గ్రామంలో కోట మైసమ్మ బోనాలు వైభవంగా జరగనున్నట్లు కొండా అభిమానులు తెలిపారు. మంత్రి కొండా సురేఖ తన ఇంటి నుండి బోనంతో కోటగండి మైసమ్మ ఆలయం వరకు మహిళలతో కలసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో మొక్కులు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.



# విద్యార్థినుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థినుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ పలివేల్పుల రోడ్డు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులతో మాట్లాడారు. వెల్ నెస్ సెంటర్ తో పాటు కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిలువ చేసిన బియ్యం, కూరగాయలు, ఇతర వంట పదార్థాలను తనిఖీ చేశారు. వంట చేస్తున్న కార్మికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. టాయిలెట్స్ బ్లాక్ తో పాటు పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రొవిజన్స్ ఎక్కడి నుంచి వస్తాయని, ఎలా ఇండెంట్ నమోదు చేస్తారని కలెక్టర్ ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థినులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఫోన్ సౌకర్యాన్ని గురించి అడిగి తెలుసు కున్నారు. కొత్తగా ఐదో తరగతిలో చేరిన విద్యార్థినుల పట్ల ప్రత్యేక



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ లోని సౌకర్యాలు, సదుపాయాలను గురించి ప్రిన్సిపల్ సుభాషిణి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.





# సర్కిల్ కార్యాలయ భవనానికి మరమ్మత్తులు చేపట్టండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కాజీపేట సర్కిల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీలు

### సర్కిల్ పరిధి లో బకాయి ఉన్న రూ.28 కోట్లు వసూలు చేయాలని ఆదేశం

కాజీపేట, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య: ఖాజీపేట సర్కిల్ కార్యాలయ భవనానికి మరమత్తులు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పరిధి లోని



ఖాజీపేట సర్కిల్ కార్యాలయం లో మేయర్ ఆకస్మికం గా తనిఖీ లు నిర్వహించి వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా టౌన్ ప్లానింగ్, శానిటేషన్, పన్ను విభాగల తో పాటు బల్దియా అద్దెకు ఇచ్చిన సముదాయ భవనాలు, ఆధార్ కేంద్రం, హెల్త్ సెంటర్, క్యాంటీన్ లను సందర్శించి ఆయా విభాగాలు నిర్వహిస్తున్న విధుల తీరును మేయర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశీలించడం జరిగిందని కార్యాలయానికి సంబంధించిన పై ఫ్లోరింగ్ ను వాటర్ ప్రూఫింగ్ చేయాలని, కాజీపేట సర్కిల్ ఆఫీస్ తో పాటు ఇతర సర్కిల్ కార్యాలయాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు, నిర్వహణ చేపట్టాలని , సర్కిల్ కార్యాలయం నందు మూడు అద్దె భవనాలు పై కోర్టు కేసులను త్వరితంగా పరిష్కరించేలా లీగల్ గా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా 5 షెటర్ల కు యాక్షన్ లు పిలవాలని, కాజీపేట సర్కిల్ కార్యాలయ పరిధిలో రూ. 28 కోట్ల నల్లా బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని ఇందుకోసం నియమించిన బృందాలు నెల రోజుల్లో రూ. 10 కోట్లు వసూలు చేసేలా ప్రణాళిక లు రచించి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని డిప్యూటీ



కమిషనర్ ను ఆదేశించారు. , రెసిడెన్షియల్ నల్లా లుగా అనుమతులు పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న వారిని గుర్తించి వాటికి పన్నులు పునః సమీక్షించాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఏ సి పి ప్రశాంత్, ఈ ఈ రవికుమార్, ఎల్ ఓ శ్రీనివాస్, డి ఈ సారంగం టి పి ఎస్ రోజా రెడ్డి ,సుమన ,ఏ ఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సర్వశక్తి సంపన్నులు



**మహిళల చేతిలోనే దేశ ఆర్థిక పరిస్థితి**

**మహిళలు న్యాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి**

**ఆర్థిక అబివృద్ధి సాధించాలి**

**వరంగల్ ఎంపీ- కడియం కావ్య**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**రూ.10 లక్షల ఎంపీ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

గీసుగొండ జులై 19 మేజర్ న్యూస్ (సూర్య): మహిళా అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని ఎంపీ కడియం కావ్య అన్నారు.శనివారం మండలంలోని ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో ఎంపీ నిధుల నుండి రూ.10 లక్షలతో నిర్మించనున్న ప్రహరీగోడ నిర్మాణానికి ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేశారు.అనంతరం కార్యాలయం ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,మహిళలు సర్వ శక్తి సంపన్నులని అన్నారు.వంట చేయడం నుండి వ్యాపారాలు చేయడం వరకు, ఆశా కార్యకర్తల నుండి అంతరిక్షం వెళ్లే వరకు మహిళలు ముందంజలో ఉన్నారని తెలిపారు.మహిళల పై నమ్మకంతోనే బ్యాంకు అధికారులు మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడానికి ముందుకోస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని,భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని భయం,భక్తితో ముందుకు వెళ్ళాలని కోరారు.33%రిజర్వేషన్ మహిళలకు ఉందని,మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని,అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మహిళలతోనే సాధ్యమని,మహిళలకు అవకాశం ఇస్తే హద్దు లేని స్థాయికి ఎదుగుతారని,గీసుగొండ ప్రగతి మండల సమాఖ్యలో ఎక్కువ ప్రగతి కనిపిస్తుందని ప్రశంసించారు.బ్యాంకు లింకేజీ ద్వారా రూ.56 కోట్ల టర్నోవర్ తో మహిళాపొదుపు సంఘాలు నడపడం అభినందనీయమన్నారు.మహిళలు నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు.పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్,మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.రూ.32 కోట్లతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని,మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సాధికారదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్ట్ డా.సత్య శారద,డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఏపీడి రేణుక దేవి,తహసిల్దార్ ఎండీ.రియాజుద్దీన్, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం సురేష్ కుమార్ ,మండల సమాఖ్య అధ్యక్షురాలు గట్టు రాధిక,సీసీలు గడ్డి అశోక్,కోల శోభ,సుజాత,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ నారాయణ హై స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవం



గణపురం, రూరల్ జులై 19 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ హై స్కూల్ లో శనివారం ఘనంగా ముందస్తు బోనాల పండుగను నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల అధినేత నాగన బోయిన రవి మాట్లాడుతూ: ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల అవగాహన పెంచి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ విజయవంతమైన వేడుకలను మరపురాని స్మృతులుగా మార్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ,ప్రిన్సిపాల్ పోతుగంటి శశిధరచారి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి, ఓవరాల్ ఇంచార్జ్ కె. స్వామి, కల్చరల్ యాక్టివిటీ ఇంచార్జీలు ఏ ఉపేంద్ర, కె. స్రవంతి, వి. దీప్తి, ఆర్. రమ, జి రాధిక ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిఈటిమాస్టర్లు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

**నానో ఉత్పత్తులతో నష్టం తక్కువ- ఫలితం ఎక్కువ**

**గీసుగొండ ఏవో - హరిప్రసాద్ బాబు**

గీసుగొండ జులై 19 మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయంలో రసాయన ఎరు వులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమక్రమంగా తగ్గించాలని మండల వ్యవసాయాధికారి పి హరిప్రసాద్ బాబు తెలిపారు.శనివారం మండలంలోని ఎలుకుర్తి రైతువేదికలో ఏరువాక సాగుబడి రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ వానాకాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామని, వ్యవసాయంలో రసాయన ఎరువుల పురుగుమందుల వినియోగాన్ని క్రమక్రమంగా తగ్గించుకోవాలని సూచించారు. సిఫార్సును మించి వాడిన రసాయనిక ఎరువులు భూమిని, నీటిని కలుషితం చేస్తున్నాయని తద్వారా రసాయనాలు ఆహార చక్రం లోకి ప్రవేశించి వివిధ రకాల క్యాన్సర్లకు కారణమవుతున్నాయని అన్నారు.కాబట్టి రైతులు ఎరువులను భూసార పరీక్షల ఆధారంగా అవసరమైన మోతాదులో వాడాలి అన్నారు.రైతులు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు దాన్ని ఏ పంటపై ఎంత మోతాదులో వాడాలో తెలుసుకున్న తర్వాతనే వినియోగించాలని,విచక్షణ రహితంగా వాడితే పర్యావరణం దెబ్బతింటుందని హెచ్చరించారు.నిరంతరం ఎరువుల సరఫరా కొనసాగుతుందని,రైతులు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. నెలకు సరిపడా బ్యాగులు మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.ఇఫ్కో సంస్థ మేనేజర్ విశాల్ మాట్లాడుతూ నానో ఉత్పత్తులు అయిన ద్రవరూప యూరియా,డిఏపి లను ఏ విధంగా వినియోగించాలో దాని వల్ల ప్రయోజనాలు ఏమిటో రైతులకు అవగాహన కల్పించామని,ప్రేయర్ ద్వారా గాని డ్రోన్ ద్వారా గాని పిచికారీ చేసుకోవచ్చునని వీటితోపాటు ఇతర పురుగుమందులను కూడా కంపెనీ సూచించిన విధంగా కలిపి పంటల పై వాడుకోవచ్చని తెలిపారు.అనంతరం రైతు అనిల్ వ్యవసాయ క్షేత్రంలో పత్తి పంటపై డ్రోన్ ద్వారా ద్రవరూప ఎరువులను పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏఈఓ స్మిత,కార్యదర్శి నరేష్,వ్యవసాయ కళాశాల రావెప్ విద్యార్థులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# షైన్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



## అంబరాన్నంటిన బోనాల సంబరాలు

## ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

భూపాలపల్లి టౌన్ జూలై 19 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలోని షైన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోనాల విషిష్టతను తెలిపే విధంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఇందులో బోనాలతో ఊరేగింపు చేయడంతో పాటు పోతురాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టున్నాయి. విద్యార్థులు బోనాలు ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం షైన్ స్కూల్ కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ ఈ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అమ్మవారి కరుణ, కటాక్షం కలగాలని వేడుకుంటారని ఈ సందర్భంగా అన్నారు. బోనాల వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతూ అకాడమిక్ ఇంచార్జ్ రాజేష్ మాస్టర్ రాజేష్ కుమార్ లతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థి



ని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేసారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి




వర్ధన్నపేట జూలై 19 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభ్యశించే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభ్యుదయ చారిటబులు సభ్యులు మహ్మద్ అన్వర్, చంద్రమోహన్ రాజు, వెంకటేశ్వర్లు, భరత్కు మార్, రంగరావు, యుగందర్లు అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని దండు హిమబిందు రూ. ఐదు వేల న గదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ప్రతిభ కలిగి ఉంటారని ప్రపంచ దేశాలలో ఉద్యోగాలు చేసే వారు అందరు ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభ్యసించిన వారే అని ఆన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపున్య కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభ్యసిస్తు పాఠశాలలో ప్రథమ స్థా నం సాధించిన విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాల నుండి అభ్యుదయ చారిటబులు నుండి నగదు బహుమతి అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటపోతుల వెంకటేశ్వర్లు, గేణేష్, జంబరపు సతీష్, మల్లయ్య, ఐత సుధాకర్, కొండేటి సుధాకర్, సురేందర్రెడ్డి, అహ్మద్, ప్రకాష్, వేణు, కొండేటి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు రంగా అనిల్కుమార్, మనుజేందర్రెడ్డి, మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో టిడిపి పార్టీ బలోపేతం చేస్తా

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో

### టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా

### ములుగు నియోజకవర్గ నాయకుడు

### మాజీ సర్పంచ్ దరవత్ దేవా నాయక్



తాడ్వాయి జూలై 19మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో టిడిపికి పూర్వానుభవం తీసుకవచ్చేందుకు ప్రజాబలంతో ముందుకెల్తాను అనిటిడిపి సీనియర్ నియెజక వర్గ నేత దరావత్ దేవా నాయక్ అన్నారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతుములుగు జిల్లాలో ఒకప్పుడు శాసించే స్థాయిలో టిడిపి పార్టీ బలంగా ఉన్నదని క్రమశిక్షణ నిబద్ధత కలిగిన కార్యకర్తలు టీడీపీ అభిమానులు ఇప్పటికీ గ్రామాలలో ఉన్నారని కేంద్రంలో బీజేపీఅధికారంలో ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు పాత్ర ఆలోచన విధానాలు ప్రముఖ పాత్ర వహిస్తుంది.చంద్ర బాబు నాయుడు టీడీపీ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లోఅధికారంలో ఉన్నప్పుడుహైదారాబాద్లో బారిపరిశ్రమలతో పాటు హైటెక్ సిటీ నిర్మాణం బాబు కాలంలోనే అభివృద్ధి చెందిందని ములుగు నియోజక వర్గంలో కమలాపూర్ లోభారీ పరిశ్రమ నెలకొల్పడం తో ఎంతోమంది కుటుంబాలలో వెలుగులు నింపాయి ప్రస్తుత పాలన లో కమలాపూర్లో ప్రజలు ఉద్యోగాలు లేక అగమ్య గోచరంగావారి జీవితాలు మారాయి తెలంగాణలోనూ టీడీపీ పార్టీ బలోపేతం ఐతే ములుగు ప్రజలకు మంచి రోజులు వస్తాయని దేవా నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలో టీడీపీ జెండా ఏగుర వేయడమే ధ్యేయంగా పని చేస్తానని దేశ భవిషత్తు చంద్ర బాబు నాయుడు చేతుల్లోనే ఉందని కాంగ్రెస్ పార్టీ అప్పుల కుప్పగా మారి తెలంగాణ దివాళ రాష్ట్రంగా మారబోతోందని ప్రజలు ఇది గమనించి వచ్చే ఎన్నికల్లో నాటికి టీడీపీని బలోపేతం చేసి టీడీపీ కి పూర్వ వైభవం తీసుక రావాలని దేవా నాయక్ ములుగు నియోజక వర్గం ప్రజలను కోరారు.



## మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే




చిట్యాల, జులై 19 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, పీఏసిఎస్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోడెల రాజయ్య మృతదేహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నివాళులు అర్పించారు. రాజయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యం మృతి చెందగా శనివారం జరిగిన అంత్యక్రియలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మృతదేహానికి నివాళులు అర్పించి అతని కుమారులను కుటుంబాన్ని పరామర్శించారు.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజయ్య మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పులి తిరుపతి రెడ్డి, కొక్కుల సదానందం , డాక్టర్ నవీన్, కోడెల సదానందం, ఆకుల రవీందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్లకి ఆహ్వానం



కన్నాయిగూడెం, జులై 19(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లిలో గల కేజీబీవీ ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మీడియం) ఎంపీసీ నందు 23సీట్లు, బైపీసీ నందు 20సీట్లు అందుబాటులో ఉన్నాయని తస్పెషల్ ఆఫీసర్ అశ్విని శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో 6వ తరగతిలో 5సీట్లు, 7వ తరగతిలో 2సీట్లు, 8వ తరగతి నందు 8సీట్లు, 9వ తరగతి నందు 1సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మిగిలిన సీట్ల కొరకు ఈ నెల 21వ తారీకున స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.



# విద్యాసంస్థల బంద్ నుజయప్రదం చేయండి



## వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 19 మేజర్ న్యూస్: విద్యాసంస్థల బంద్ నుజయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ లు శనివారం విజ్ఞప్తి చేశాయి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో వామ పక్ష విద్యార్థి సంఘాలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ ఈనెల జులై 23వ తేదీన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింద న్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను తగ్గించాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవి. దంగా పెండింగులో ఉన్న ఉపకారవేతన, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల ను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈనెల 23న తలపెట్టిన విద్యాసంస్థల బందును ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు బందులో పాల్గొని మద్దతు తెలియజేయాలని ఈ సందర్భముగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పొనగంటి రాజేష్, వికాస్ ఆత్కూరి తిరుపతి, ముద్దమల్ల విష్ణు, హర్షవర్ధన్, నరేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటాలి

### భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జులై 19 మేజర్ న్యూస్:పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటాలని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, ఎస్ఐ మచ్చ సాంబమూర్తి సిబ్బందితో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొక్కలు లేకపోతే మానవాళికి మనుగడ లేదని, జీవావరణ సమతుల్యత మొక్కలతోనే సాధ్యమని అన్నారు. భవిష్యత్ తరాల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా వాటిని



సంరక్షించాలని ఈ సందర్భంగా సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించవద్దు



## మండల విద్యాశాఖ అధికారి ఆర్ కేశవరావు

తాడ్వాయి జూలై 19మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని విద్యాశాఖ అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించరాదని మండల విద్యాశాఖ అధికారి ఆర్ కేశవరావు తల్లిదండ్రులకు సూచించారు.ఈ సందర్భం గా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలలు ఉన్నాయని వాటిల్లో తమ పిల్లలను చేర్పించినట్లయితే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు.ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచిత దుస్తులు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కు లు ఉచితంగా అందించను న్నామని వివరించారు. దీనితో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.

మండల కేంద్రంలోని సి ఎస్ ఐ పాఠశాలకు అనుమతి లేదని ఈ పాఠశాలను నిర్వహించ రాదంటూ మెమోను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు.ఆయన వెంట సి.ఆర్.పిలు కళ్యాణి,వసంతరావు, రవికుమార్ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

### వ్యవసాయ అధికారి ఎంశైలజ

వెంకటాపూర్(రామప్ప) జులై 19 మేజర్ న్యూస్ సూర్య : వెంకటపూర్ మండలంలోని పాలంపేట,తిమ్మాపూర్ గ్రామాల్లో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో(వెలుగు రేఖ) గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారిని ఏం శైలజ, వెలుగు రేఖ గ్రామీణఅభివృద్ధి సంస్థ సీఈవో రజితలు వివిధ గ్రామాల రైతులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చని, క్రిమి సంహారక,రసాయనిక మందుల వాడకం తగ్గించి, రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. అనంతరం125 మంది రైతులను ఒక క్లస్టర్ లో ఎంపిక చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవ సాయం చేసి ముందు తరాల వారికి ఆరోగ్య వంతమైన జీవితం అందించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శైలజ, ఏఇ ఓ సునీల్, డయాన, వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ రజిత, మాస్టర్ ట్రైనర్ సాంబయ్య, ఫార్మర్ ట్రైనర్ తిరుపతి రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ నేతాజీ పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు



గణపురం రూరల్ జులై 19 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని బస్వరాజు పల్లి గ్రామంలోనిశ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మహంకాళి అమ్మవారి బోనాల పండుగను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగా జరుపుకునే ప్రత్యేక పండుగని. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ పండుగను జరుపుకుంటారని, మహిళలు అలంకరించిన బోనాలతో ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారనీ, భక్తిశ్రద్ధలతో పూజిస్తారని అన్నారు.తమ కుటుంబాలను రక్షించమని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటారని అన్నారు పండుగ సమయంలో ప్రత్యేకంగా డప్పు పాటలు కోలాటాలతో పోతరాజుల నృత్యాలతో ఊరేగింపులు జరుపుతారని ఆయన అన్నారు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు ఈ ఉత్సవంలో విద్యార్థిని విద్యార్థులు మహంకాళి పోతరాజుల వేషధారణలతో బోనాల పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అలరించారు.



# నూతనంగా మంజూరైన రేషన్ కార్డు పంపిణీ





వెంకటాపురం నూగూరు, జూలై 19 సూర్య మేజర్ న్యూస్ ,ములుగు జిల్లా వెంకటాపురంమండలంల్లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. వెంకటాపురం మండలంలో 551 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, వాటిలో 2 వేల 391 కుటుంబ సభ్యులు నమోదు అయ్యారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మహేందర్ జి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితర అధికారులు పాల్గొనడం జరిగింది




## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

కాటారం, జూలై 19, మేజర్ సూర్య న్యూస్: ద్విచక్ర వాహనాన్ని ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని పత్తి మిల్లు సమీపంలో చోటుచేసుకుంది. కాటారం మండలం శంకరం పల్లి గ్రామానికి చెందిన పోత రమేష్ ద్విచక్ర వాహనంపై





కాటారం వెళ్తుండగా లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ కాలు నుజు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో గాయపడిన రమేష్ ను స్థానికులు 108 అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మండల కేంద్రంలో దాదాపు రెండు గంటలపాటు రోడ్డుపై రాస్తారోక నిర్వహించారు. బాధ్యత కుటుంబానికి నష్టపరహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న సిఐ నాగార్జున రావు, ఎస్సై శ్రీనివాస్ వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని అన్నారు.

## పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో

# ఘనంగా గోరింటాకు ఉత్సవం



గణపురం జూలై 19 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో శనివారం ఘనంగా గోరింటాకు ఉత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్య, ధర్మ,శాంతి,అహింస నాలుగు హౌసెస్ గా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోరింటాకు ఉత్సవంలో విద్యార్థిని లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొని గోరింటాకును తమ చేతులకు అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం లో పండుగ వాతావరణం నెలకొంది.




## భూపాలపల్లి జిల్లా ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా ఉడుత సాంబయ్య యాదవ్



గణపురం, రూరల్ జులై 19 మేజర్ న్యూస్ సూర్య :భూపాలపల్లి జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా ఉడత సాంబయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల నిర్వహణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రస్మా కమిటీ సమావేశం 2025 కార్యక్రమాన్ని చెల్పూర్ లోని ఎంజీఎం౽ హైస్కూల్౽లో శనివారం నిర్వహించారు. అందులో భాగంగా 2025 –26 విద్యా సంవత్సరానికి కొత్త కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా ఉడుత సాంబయ్య, యాదవ్ ఉపాధ్యక్షులు ఏ. రమేష్ ,సెక్రటరీ, ఎన్. శ్రీనివాస్ ట్రెజరర్ గ్యాదంగి సతీష్ జాయింట్ సెక్రెటరీ ఎం హరీష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ఫిరోజ్ ఈసీ మెంబర్లుగా మూర్తి ,జోసెఫ్, శివశంకర్ ,తిరుపతి, లతో పాటు మిగతా కార్యవర్గాన్ని ప్రకటించారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ సన్మానించిన నాయకులు



కాటారం, జూలై 19, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమకం అయినా తర్వాత జిల్లా కేంద్రంలో కోట రాజబాబు ని కాటారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, సువిద్య సంస్థల చైర్మన్ కొట్టే శ్రీశైలం, ఆత్మకూరి కుమార్ యాదవ్, కొండ గొర్ల రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి విద్యాలయంలో బోనాల పండుగ



వెంకటాపూర్(రామప్ప) జులై 19 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో విద్యార్థులచే శనివారం అమరావతి విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య మాట్లాడుతూ తెలంగాణలోనే ఎంతో అంగరంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహిస్తామన్నారు. ఈ బోనాలవేడుకలలో విద్యార్థులు పలు వేషధారణలతో బోనాలను ఎత్తుకొని ఆటపాటలతో నృత్యాలతో ఘనంగా నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్లు మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత, ఉపాధ్యాయులు కిరణ్, నవ్య, కవిత, మౌనిక,ఇందు, పోరిక సోనీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి వెండి నామాలు సమర్పించిన భక్తులు...



మహబూబాబాద్ జులై 19 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయ లోని వెంకటేశ్వర స్వామికి కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన ఆకుల నారాయణ,అలివేలు దంపతులు శనివారం వెండి నామాలను కుటుంబ సభ్యులతో కలిసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాస వెంకట్ రెడ్డి, తిప్పిరి శెట్టిప్రసాద్,ఆకుల కృష్ణ,గుట్టు పరమేశ్వర్, ఆకుల నవీన్ దంపతులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత..



కేసముద్రం, జూలై 19: కేసముద్రం మండలం, కల్వల గ్రామానికి చెందిన ఆరేపు వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి శనివారం మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరమాండ్ల ఎల్ల గౌడ్, పెదగాని రవి, మేక వెంకన్న, దాసరి వీరస్వామి, వేల్పుల యాకయ్య, జల్లే వెంకటయ్య, ఆరేపు వీరయ్య, పారానంది శ్రీను, జల్లే పుల్లయ్య, యూత్ సభ్యులు ఆరేపు అనూఫ్, ఆరేపు ప్రవీణ్, జల్లె భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: డిఎంహెచ్వో అప్పయ్య



భీమదేవరపల్లి, జూలై 19(మేజర్ న్యూస్ సూర్య):ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్వో అప్పయ్య అన్నారు. శనివారం భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలను పెంచడంతోపాటు, ఎన్ సీ డీ రీస్క్రీనింగ్ మొదలు పెట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో హైపర్ టెన్షన్ డయాబెటిస్ రోగులకు సక్రమంగా మందులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే కార్యక్రమాన్ని తప్పక నిర్వహించాలని చెప్పారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో కుక్క కాటు, టీటీ సూది మందులు అందుబాటులో ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వంగర, ముల్కనూర్, వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 150 మందికి ముల్కనూరు సుధాకర్ మెమోరియల్ ప్రైవేట్ హాస్పిటల్‌లో టీబీ పరీక్షలు ఉచితంగా నిర్వహించిన డాక్టర్ సుధాకర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు వీర్లగడ్డ తండాలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ప్రభుత్వ వైద్యాధికారులు డా. ప్రదీప్ రెడ్డి, నివేదిత, హెల్త్ అసిస్టెంట్ రాజు, ఏఎన్ఎంలు అనిత, గీత, ఆశా కార్యకర్తలు భాగ్య, సునిత, రాజ కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయించిన వారిపై చర్యలు తప్పవు..





### మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న..

### ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్ లు తనిఖీ..

కేసముద్రం, జూలై 19: ఎరువుల కొరత సృష్టించిన, అధిక ధరలకు ఎరువుల విక్రయించిన డీలర్పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారము, నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తప్పవని కేసముద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తెలిపారు. శనివారం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ... ప్రతి ఎరువుల డీలరు యూరియా ఇతర ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్,గోదాం బ్యాలెన్స్, ఈపాస్ బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లు ప్రతిరోజు చూసుకోవాలని సూచించారు. స్టాక్ బోర్డులు, ఇన్వైస్లు, ఓ ఫామ్స్ సక్రమంగా మెయింటైన్ చేయాలని సూచించారు.మండలం లో ప్రైవేటు ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా 323 మెట్రిక్ టన్నులు, డిఏపి 53 మెట్రిక్ టన్నులు ,పోటాష్ 44 మెట్రిక్ టన్నులు,సూపర్ 115 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 534 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నదని, రైతు సోదరులు ఎటు వంటి అధైర్యపడవద్దని ఆయన సూచించారు. కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి, యూరియా ఇతర ఎరువులను పొందాలని తెలిపారు.ప్రస్తుతము పత్తి,మొక్కజొన్న పంట 25 నుంచి 30 రోజుల వయసులో ఉన్నందున పంటలలో మోతాదుకు మించి యూరియా వాడినట్లయితే రసం పీల్చే పురుగుల బెడద, కలుపు బెడద ఎక్కువై పంటకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున, యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులను మొక్కకు కావలసిన మోతాదులోనే అందివ్వాలని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న రైతులకు నానో యూరియా మీద అవగాహన కల్పించారు.

## పోలేపల్లి గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### - బాలవికాస ప్రతినిధి కందనూరు సుకన్య

తొర్రూరు జులై 19( సూర్య న్యూస్): మండలంలోని పోలేపల్లి గ్రామంలో శనివారం రోజున జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మెడికేర్ హాస్పిటల్ తొర్రూర్ వారి సహకారంతో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు కందునూరు సుకన్య గుగ్గిళ్ళ స్వర్ణలత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలెనని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సంవత్సరంలో బాలవికాస ఆధ్వర్యంలో తెలంగాణలోని 14 సెంటర్లలో రెండు వందల హెల్త్ క్యాంపులనునిర్వహించడంజరుగుతుందని అన్నారు.బాలవికాస వ్యవస్థాపకులు అయినటువంటి బాల తెరె స్సా జింగ్రాస్ గారి నేతృత్వంలో అనాథ పిల్లలు వికాస పిల్లలు అనాథ వృద్ధులు చెట్ల పెంపకం పెరటి తోట పెంపకాలు హ్యాండీక్యాప్డ్ పిల్లలు వితంతు వివక్షత మహిళా సాధికారత మహాసభలు మహిళా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశిబిరంలో100 మందికి బీపీ,షుగర్ రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో విలేజ్ లీడర్స్ సంధ్యారాజు,పులి లావణ్య,గండు అండమ్మ మాట్లాడుతూ బాలవికాస సేవలు ఎనలేనివని




సీజనల్ వ్యాధులను ఉద్దేశించి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాలా బాగుందన్నారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నటువంటి బాలవికాస యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో తండా సోమలింగం,పులి సతీష్,పులి రాజు రవీందర్ తండ సాగర్ సెక్రటరీ జగదీశ్వర్ కారోబార్ రాజు,సంధ్య మంగమ్మ లావణ్య సరోజనగ్రామ పెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## దేవరుప్పుల మండల కాంగ్రెస్ నేత ఇప్ప పృథ్వి రెడ్డి రాజీనామా

**తారాస్థాయికి కాంగ్రెస్ వర్గపోరు**

**స్థానిక ఎన్నికల ముందు పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ**

**కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై తీవ్ర ప్రభావం**

**- కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఇప్ప పృథ్విరెడ్డి**



దేవరుప్పుల జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య):పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారా స్థాయికి చేరుకుంది. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి గెలుపులో క్రియాశీల పాత్ర పోషించిన దేవరుప్పుల మండల ముఖ్య నాయకుడు ఇప్ప పృథ్వి రెడ్డి పార్టీకి రాజీనామా చేశాడు. జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి సమర్పించిన రాజీనామా లేఖలో పలు ముఖ్య విషయాలను ప్రస్తావించాడు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను గుర్తించడంలేదని, అవమానాలు - నిందలు, ప్రశ్నించే వారి పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్టు పేర్కొన్నాడు. పార్టీలో అంతర్గత సమస్యలు తీవ్రరూపం దాల్చాయని, హామీల అమలులో ప్రభుత్వం విఫలం అయిందని అన్నాడు. నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి విడుదల చేసిన మరో లేఖలో ఝాన్సీ రెడ్డి పైన ఘాటు వ్యాఖ్యలు చేసాడు. బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల తరువాత వచ్చిన వారికే ప్రాధాన్యత దక్కుతున్నదని, ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలకు అవమానాలే మిగిలాయన్నాడు. గ్రామాల్లో పార్టీ పరిస్థితి బాగాలేదని, ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, ఝాన్సీరెడ్డి తన పనితీరు, మాటతీరు మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలన్నందుకు కక్షసాధింపు చర్యల్లో భాగంగా తన ఇంటిని కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్టు విమర్శించాడు. పార్టీ పరిస్థితి మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజలతో కలిసి ప్రభుత్వంపై కొట్లాడుతానని లేఖలో పేర్కొన్నాడు. కాగా స్థానిక ఎన్నికల ముందు పృథ్వి రెడ్డి రాజీనామా దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## పాఠశాలలో గోరింటాకు పండుగ



జనగామ జిల్లా.(ప్రతినిధి సూర్య జులై 19):- జనగామ. నర్మెట్ట మండలం హన్మంతాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం మైదాకు పండుగ నిర్వహించారు. విద్యార్థులందరూ మైదాకు ఆకులు తీసుకువచ్చి రోటిలో దంచి, పూజలు చేసి వారి అరచేతులకు విభిన్న రకాల ఆకృతులు వేసుకొని ఆనందంగా గోరింటాకు పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ... మన తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాల్లో గోరింటాకును పండుగల సందర్భంలో,పెళ్లిల్లో చేతులకు రకరకాల ఆకృతులతో చిత్రాలు వేసుకుంటారు . అదే విధంగా ఆషాడ మాసం వర్షాకాలం సందర్భంగా తిమ్మిర్లు తగ్గడానికి, మృదువుగా ఉండడానికి,చలువ చేయడానికి వేసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పి. విద్యావతి, మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్ట్...





**ప్రజల మన్ననలు పొందుతున్న పోలీసులు..**

**పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ...**

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతిరావు..**

కేసముద్రం, జూలై 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల గ్రామ శివారులో శుక్రవారం ఉదయం బొడ్డు వెంకటమ్మ అనే వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును దొంగిలించిన ఇద్దరు నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని శభాష్ పోలీస్..అని ప్రజల మన్ననలు పొందుతున్నారు. శనివారం కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వల గ్రామానికి చెందిన బొడ్డు వెంకటమ్మ శుక్రవారం ఉదయం తన చేను వద్ద రోడ్డు పక్కన పని చేస్తుండగా నెల్లికుదురు మండలం లోని అవుసలి తండాకు చెందిన మౌర్య హేమంత్,మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాత బజార్, చేపల మార్కెట్ కు చెందిన రూన్వాల్ వినోద్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు బ్లూ కలర్ స్కూటీపై కల్వల నుండి మహబూబాబాద్ వైపు వెళుతూ ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళ పై దౌర్జన్యం చేసి ఆమె మెడలోని బంగారు గొట్టాల గొలుసుని తెంపుకొని పరారైనట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కేసముద్రం పోలీసులు ఎస్ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాను పరిశీలించి, వారు నేరస్తులని గుర్తించి వారిపై నిఘా పెట్టి,కేసును చేదించేందుకు పోలీసులు ఐదు టీములుగా విడిపోయి మహబూబా బాద్, నెల్లికుదురు, గూడూరు వైపుగా గాలిస్తుండగా శనివారం ఉదయం సుమారు 12 గంటల సమయంలో ఇనుగుర్తి ,కోరుకొండ పల్లి రోడ్డు దగ్గర సదరు ఇద్దరు నిందితులు మౌర్య హేమంత్, రూన్వాల్ వినోద్ కుమార్ లను పట్టుకొని వారి వద్ద నుండి వృద్ధ మహిళ మెడలో నుండి దొంగిలించబడిన బంగారు గొలుసు, స్కై బ్లూ కలర్ స్కూటీ, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తిరుపతి రావు తెలిపారు. ప్రజలు సీసీటీవీ కెమెరాల యొక్క ఉపయోగాన్ని గుర్తించి, ఒక్క సీసీటీవీ కెమెరా 100 మంది వ్యక్తులతో సమానమని, గ్రామాలలో ముఖ్యమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ప్రజలకు సూచించినట్లు డీఎస్పీ తెలిపారు.నిందితులు మౌర్య హేమంత్, రూన్వాల్ వినోద్ కుమార్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డిఎస్పీ తిరుపతి రావు తెలిపారు. ప్రజలు, యువకులు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ తెలిపారు. కాగా ఇట్టి కేసును చేదించే క్రమంలో మొత్తం పర్యవేక్షించిన మహబూబాబాద్ డిఎస్పీ ఎన్ తిరుపతిరావు, అలాగే నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన మహబూబాబాద్ రూరల్ సీఐ పి.సర్వయ్య,సీసీఎస్ సి ఐ హతిరాం,కేసముద్రం ఎస్ఐ జి. మురళీధర్ రాజ్, కరుణాకర్, నరేష్, నెల్లికుదురు ఎస్ఐ సీహెచ్ రమేష్ బాబు, సీసీఎస్ ఎస్ఐ తాహెర్ బాబా తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అభినందించినట్లు డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు.

## వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎస్సై లింగా రెడ్డి

పాలకుర్తి జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా,పాలకుర్తి రెండవ ఎస్సై మేకల లింగారెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ నవీన పర్యవేక్షణలో కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం స్వచ్ఛమైన గాలిని సమాజానికి అందించడం కోసం మరియు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మొక్కలు నాటాలని మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థి విద్యార్థులకు సూచించినారు అలాగే ఎస్సై లింగారెడ్డి సహృదయంతో పాఠశాలలో పెరిగిన గడ్డిని డోజర్ సహాయంతో తొలగించినారు మరియు విద్యార్థులు మరియు



ఆడుకోవడానికి,గీతలు గీసుకోవడానికి సున్నాన్ని అందించినారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అనంత లోకాలకే





పాలకుర్తి జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ఎల్లారాయని తొర్రురు శివారు పెట్రోల్ పంపు ఎదురుగా రోడ్డుపై గుంత ఏర్పడి నెలలు కావస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారి వారి పాలిట యమపాశంగా మారనుంది.గతంలో పాలకుర్తి శివారులో కూడా ఇలాంటి గుంత ఏర్పడి అధికారులు స్పందించకపోవడం ఆంజనేయులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నవి.ఇలాగే ఉంటే మరో కుటుంబాన్ని బలి తీసుకునే అవకాశం లేకపోలేదు. జిల్లా కేంద్రం నుండి రాకపోకలు సాగించే ఉన్నత అధికారులు, మరియు స్థానిక ఎమ్మెల్యే కూడా పట్టించుకోకవడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది.ఇప్పటికైనా గుంత ఏర్పడడానికి కారణాలను తెలుసుకొని గుంతను పూడ్చి వేయాలని కోరుతున్నాం..

**దుంపల సంపత్బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు**

## టిటిడబ్ల్యూఆర్ఎస్ లో న్యాయ విజ్ఞాన సదస్సు..

### ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ అడీషనల్ జడ్జి కృష్ణ తేజ..





కేసముద్రం,జూలై 19: కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల యందు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మహబూబాబాద్ అడిషనల్ జె ఎఫ్ సీ ఎం ఏ. కృష్ణ తేజ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల, కళాశాలలోని సుమారు 150 మంది విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన,రాగింగ్, గంజాయి, డ్రగ్స్,ఆల్క హాల్ వంటి దురలవాట్లు చేసుకోవద్దని, చదువుపై శ్రద్ధ చూపాలని,షీ టీమ్స్, డయల్ 100, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అజీమ్, గురుకులం ప్రిన్సిపాల్ కె.హర్షిత, ఎస్ఐ మురళీధర్ రాజు,ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి పాలకుర్తి ప్రాంతానికి సాగు నీరు అందించాలి



**తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్**

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా, అనంతరం వినతిపత్రం అందజేసిన నాయకులు**

పాలకుర్తి జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య)దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ ప్రాంతంలోని రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని,ప్రభుత్వం ఇదే పద్ధతిని గనుక అవలంబిస్తే ప్రజా భవన్ ముట్టడిస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ హెచ్చరించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా శనివారం పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ నాగేశ్వరచారీ కి అందజేశారు.అనంతరం కార్యక్రమం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బెల్లి సంపత్, సీనియర్ నాయకులు సోమ అశోక్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ జనగామ ప్రాంతం సముద్ర మట్టానికి 10వేల కిలోమీటర్ల ఎత్తులో ఉండడం వలన గత కొన్ని ఏళ్ల క్రితం ఎడారి ప్రాంతంగా ఉండేదని ఈ ప్రాంతానికి దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరి జలాలను లిఫ్టింగ్ చేయాలని అనేక ఉద్యమాలు పోరాటాలు ఫలితంగా నిర్మించారని కానీ జనగామ ప్రాంతం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ జిల్లాలోని మండలంలోని రైతాంగాన్ని ఆదుకోవాలని చిత్తశుద్ధి లేదని గోదావరి జలాలను సముద్రంలో విడుదల చేస్తున్నారని అట్టి నీటినీ లిఫ్టింగ్ చేస్తే జనగామ ప్రాంతంలో సాగు నీరు అందించాలని అదేవిధంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా చెరువులు కుంటలో రిజర్వాయర్లలో నీరు లేని కారణంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి జిల్లాలో ప్రభుత్వం వేసిన సాగు అంచనాకు భిన్నంగా కేవలం 31 శాతమే రైతులు సాగు చేశారని, దీనిలో కూడా పూర్తిగా బోరు బావులు ఎండిపోవడంతో నాటువేసిన పూర్తిగా ఎండిపోతున్నదని, వరి నారుమడి,విత్తనాలు ఎండిపోయాయని మొక్కజొన్న ఎండిపోయిందని రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని కాబట్టి విత్తనాల కొనుగోలుతో పంటలు ఎండిపోయిన రైతులకు 50 వేల నష్టపరిహారం ఇవ్వాలనీ, గత 10 సంవత్సరాల నుండి అత్యంత నిర్లక్ష్యంగా నత్త నడకన సాగుతున్న పాలకుర్తి చెన్నూర్ రిజర్వాయర్లను పూర్తి చేసి నీటితో నింపాలని, అదేవిధంగా చెరువు పారకం కింద ఉన్నటువంటి రైతులు గత 15లుగా వ్యవసాయం చేద్దామంటే నీటిలో మునుగుతుందని పడవుబడి ఉన్నాయని అట్టి రైతులకు నష్టపరిహారం ఎకరానికి సంవత్సరానికి ₹50వేల చొప్పున ఒక్కొక్క రైతుకు 5లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీలత ,ముస్కు ఇంద్రా రెడ్డి , నాయకులు గడ్డి సమ్మయ్య, గజ్జి శ్రీనివాస్, బెల్లి వెంకన్న ఇంతల నాగిరెడ్డి, కౌడగాని మల్లేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులచే ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం...



కేసముద్రం,జూలై 19:కేసముద్రం విలేజి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2024 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 1994 95 కేసముద్రం విలేజ్ ఎస్ఎస్సి ఫస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శనివారం కేసముద్రం విలేజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ..విద్యార్థులు శ్రద్ధతో చదివి పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.పాఠశాలలో 569 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన గుండెల యశ్వంత్, 552 మార్కులు సాధించి స్కూల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన గజ్జల రామ్ చరణ్, 531 మార్కులు సాధించి స్కూల్ నందు తృతీయ స్థానంలో నిలిచిన బానోత్ శివకుమార్ ను కేసముద్రం విలేజ్ ఎస్ఎస్సి ఫస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు శాలువా, మెడల్స్, మేమెంటో, నగదు ప్రోత్సాహక బహుమతు లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి దీకొండ భాస్కర్ మాట్లాడుతూ శిలలను శిల్పాలుగా మార్చే వ్యక్తులే మీ ముందు ఉన్న ఉపాధ్యాయులు అని అన్నారు.ప్రథమ ,ద్వితీయ తృతీయ బహుమతు లు అందజేసిన పూర్వ విద్యార్థి కదిర రవీందర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 1994- 95 స్కూల్ ఫస్ట్ బ్యాచ్ ప్రథమ స్థానంలో నిలిచిన కదిర రవీందర్ మాట్లాడుతూ గురువు లేనిదే తన జీవితం లేదన్నారు. డ్రాప్ ఔట్ స్టూడెంట్ అయినా తనను అప్పటి ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి గుర్తించి స్కూల్లో మళ్లీ చేర్పించడం ద్వారా తాను ఉన్నతమైన చదువులు చదువుకున్నానని, విద్యార్థులు ఎవరూ తమని తాము తక్కువగా అంచనా వేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆణిముత్యాల లాంటి విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. పూర్వ విద్యార్థి ప్రభుత్వ ఉపాధ్యాయులు హిందీ పండిట్ పాశికంటి కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని విద్యార్థులు శ్రద్ధగా గ్రహించాలని కష్టమైనా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు మార్గదర్శకత్వం చేశారు. పూర్వ విద్యార్థి మడిపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క విద్యాభ్యాసాన్ని ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగించాలన్నారు. పూర్వ విద్యార్థి ఊటుకూరు రాజు మాట్లాడుతూ స్కూల్ కి ఏ కష్టం వచ్చినా అందరం అండగా నిలుస్తామని తెలిపారు.పూర్వ విద్యార్థి భాష బోయిన వెంకన్న మాట్లాడుతూ తన కుమారుడు సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి పోలీసు ఉద్యోగం పొందాడని విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి సర్వర్, తుంపిల్ల వెంకన్న, చెవుల కుమారస్వామి వాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లోవసతిగృహాలలోవిద్యార్థులకునాణ్యమైన సౌకర్యాలుఅందించాలి

### .మండల ప్రత్యేక అధికారి మరియన్న

### పాఠశాలలు వసతి గృహాలనుసంయుక్తంగా తనిఖీచేసిన అధికారులు.



నెల్లికుదురు జులై19మేజర్ న్యూస్(సూర్య) పాఠశాలల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాలు నాణ్యంగా ఉండాలనిప్రత్యేక అధికారి జీలుగు మరియన్న అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ,ఆదర్శ పాఠశాల,బాలుర వసతిగృహాలను ప్రత్యేకఅధికారి మరియన్న,తహసిల్దార్ చందానరేష్ మోడల్ అధికారులు సంయుక్తంగాతనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజననాణ్యతను,పరిశుభ్రతను పరిశీలించామని,టాయిలెట్లు నీటి సరఫరా, పారిశుద్ధ్య సదుపాయాలనుపరిశీలించామని, విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనివారి అభిప్రాయాలను తెలుసుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో సింగరపు కుమార్,ఎంపీ ఓ పద్మ,మెడికల్ సిబ్బంది, పాఠశాలల ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ తదితరులు ఉన్నారు.

## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు...

### ఇన్చార్జి ప్రత్యేక అధికారిని వెంకటలక్ష్మి



గోవిందరావుపేట, జులై 19 (మేజర్ న్యూస్ సూర్య)మండలంలోని చలువాయి గ్రామంలో గల కేజీబీవీ కళాశాలలో ఎంపీసీ గ్రూపులో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి తెలిపారు. ఎంపీసీ గ్రూపులో 28 అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. ఏడవ తరగతిలో 15 మంది విద్యార్థుల కోసం అడ్మిషన్లు ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. విద్యార్థులు వారి, తల్లిదండ్రులు మరింత సమాచారం కోసం 8186912476 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి







పెద్దవంగర, జులై 19, (సూర్య న్యూస్)ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. శనివారం మండలంలోని చిట్యాల,చిన్నవంగర గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన వల్లపు అశోక్,జలగం మల్లేష్, బొమ్మెర బిక్షపతి, నారబోయిన బిక్షపతి, గజ్జి సాలమ్మ, ఆవుల ఐలయ్య, ఎండి లాల్ మదర్ ల కుటుంబ సభ్యులను ఝాన్సీ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆర్సి తండా కు చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకన్న కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా ఝాన్సీ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్,ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సైదులు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారామ్ నాయక్,మార్కెట్ డైరెక్టర్ లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, పూర్ణచందర్, మండల యూత్ అధ్యక్షుడు బిస్ హరికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆవుల మహేష్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉషా, వల్లపు లావణ్య, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర,సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, రవీందర్ రెడ్డి, మెట్టు నగేష్, ఎరుకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# “బాలల హక్కులు పరిరక్షణ సమితి పోస్టర్ ఆవిష్కరణ



### -నేటి బాలలే-రేపటి పౌరులు, ఎమ్మార్వో మహేందర్,

### -బాల హక్కులను కాల రాస్తే కఠిన చర్యలే,

### ఎస్సై క్రాంతి కిరణ్

పెద్దవంగర, జులై 19 (సూర్య న్యూస్తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛందంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్న “బాలల హక్కులు పరిరక్షణ సమితి(చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, సీ.ఆర్.పీ.ఎఫ్.)”యొక్క పోస్టర్ ను శనివారం మండల కార్యాలయంలో ఎమ్మార్వో మహేందర్ మరియు ఎస్సై క్రాంతి కిరణ్ లు సంయుక్తంగా ఆవిష్కరించారు.ఆనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మార్వో మహేందర్ మాట్లాడుతూ, బాలలు ఎదిగే వయసులో తల్లిదండ్రులుగానీ, కుటుంబ సభ్యులుగానీ, తోటి మిత్రులు, సహచరులుగానీ, పరిసర సమాజ సభ్యులుగానీ ఎంతో సంయమనంతో, క్రమశిక్షణతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.
పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ, అనుకరిస్తూ, అనుసరిస్తూ పెరుగుతారని, అలాంటి సమయాల్లో, సందర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన ఆలోచనలతో, గొప్ప వ్యక్తిత్వంగల, బాధ్యతగల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉన్న నేపథ్యంలో సమాజం యొక్క పాత్ర క్రియాశీలకంగా వ్యవహరిస్తుంది. కాబట్టి అందుకు మనమందరం మన వంతుగా పూర్తి సహాయ సహకారాలను చిత్తశుద్ధితో అందించాలని కోరారు.
ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, బాలల హక్కులు పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఫోరంకు స్టేషన్ పరిధిలో మా పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని, బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు, దుర్ఘటనలు, అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష పడేటట్లు చూడాల్సివస్తుందని, కాబట్టి అలాంటి ఆలోచనలు చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని హెచ్చరించారు.చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, పటిష్టమైన దేశ భవిష్యత్తు బాలబాలికలపైననే ఆధారపడి ఉన్నందున భారత రాజ్యాంగం ఆ బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని క్రాంతి కిరణ్ అన్నారు. ఆ తర్వాత ఫోరం స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలు ఎవరైనా, మీకెవరికైనా ఎక్కడైనా బడికి పోకుండా, ఇతర పనులు చేస్తూ కనిపిస్తే వెంటనే మాకు తెలియజేస్తే, అలాంటి పిల్లలకు తగు విధమైన భద్రత, మనుగడ ఏర్పాట్లు చేయబడతాయని చెప్పారు.
బాలల హక్కుల పరిరక్షణ కోసమైతేనేమి, బాలబాలికలపై జరిగే అకృత్యాలను నియంత్రించడం కోసమైతేనేమి చూసిన, గమనించినా, మీ దృష్టికి వచ్చినా, ఉచితమైన (టోల్ ఫ్రీ) ఫోన్ నెంబర్ 1098 కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, అలా చేసిన, చేయించిన వారి వివరాలు కూడా ఇతరులెవ్వరికీ తెలియకుండా గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.
విధి వంచిత, అనాధ, నిస్సహాయ బాలల సంక్షేమం, యోగ క్షేమాలు, ఆరోగ్యం, చదువు, ఎదుగుదల కోసం మన సమాజం లోని ప్రతిఒక్కరం తమ వంతుగా ఎంతో కొంత సహకరించాలని దొనికెన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోదొనికెన కుమారస్వామి,స్టేట్ జనరల్ సెక్రటరీ,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్ మండలాధ్యక్షుడుఆనంద్



నెల్లికుదురు జూలై 19 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోనిమండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన సింగారపు కుమార్ ని ఫీల్డ్ అసిస్టెంట్ మండలఅధ్యక్షులు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వారి విధినిర్వహణలో తమ వంతు సహకారంఅందిస్తామని అన్నారు.కలిసిన వారిలో ఏపీవో,ఈసీ,టి ఏ ఎస్,సి ఓ ఎస్ లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.... కత్తుల ఎలెందర్



మహబూబాబాద్ జులై 19 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా కోర్టు ఆదేశాల మేరకు చట్టబద్ధంగా పట్టా అయినా భూమిపై కుల సంఘం పేరుతో దళితుల మధ్య తగాదాలు సృష్టిస్తూ వ్యక్తిగతంగా తనను దూషిస్తున్న వారి పై చట్టపరంగా కేసులు పెట్టాలని దళితుడు కత్తుల ఎలేందర్ శనివారం మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు దళితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలేందర్ మాట్లాడుతూ గద్దల మల్లయ్య తండ్రి వెంకటయ్య, గద్దల ఎర్రమ్మ భర్త రాములు అను దళితుల పేరున మహబూబాబాద్ జిల్లా రజాలిపేట గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 208/A/2 లో 20 గుంటల భూమి, 208/C/2/1/2 లో గల మూడు ఎకరల ఆరు గుంటల భూమిని 2012 సంవత్సరంలో ఆకుల జనార్ధన్ తండ్రి రాజయ్య సదర్ రేటుకు కొనుగోలు చేయగా వారి నుండి కత్తుల ఎలేందర్ తండ్రి యాకయ్య, నల్ల రవి తండ్రి తిరుపతయ్య, ఏట్ల మహేష్ తండ్రి సాయిలు తదితరులు పై భూములు 28 జనవరి 2023 రోజున కొనుగోలు చేసి పట్టా చేయించుకోవడం జరిగిందన్నారు. అమాయకులైన, దళిత కుటుంబానికి చెందిన వారికి ఎల్ హెచ్ పి ఎస్ కుల సంఘం పేరుతో రాష్ట్ర నాయకులుగా చెప్పుకుంటూ చలామణి అవుతున్నటువంటి గుగులోతు భీమా నాయక్ మీ భూమి మీకు ఇప్పిస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి తన సొంత లబ్ధి కోసం దళితులను వెంట తీసుకొని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న నాపై 18 జులై 2025 శుక్రవారం మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తూ తనపై వ్యక్తిగత పరమైన దూషణలు చేస్తూ, తన కుటుంబ సభ్యులను దూషించాడని తెలిపారు. కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని శనివారం మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజాలిపేట దళిత కాలనీ వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నక్షత్ర దీక్ష పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం



భీమదేవరపల్లి, జూలై 19(మేజర్ న్యూస్ సూర్య):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష పోస్టర్ ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నక్షత్ర దీక్ష సందర్భంగా వీరన్న ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు, అర్చకులకు సూచించారు.

కాగా నక్షత్ర దీక్షలు ఈనెల 27న మొదలై, వచ్చేనెల 23 వరకు కొనసాగనున్నాయి. ఇందులో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ ఆగ్రో కేంద్రంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంది





మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్

నడి కూడా జులై 19 మేజర్ న్యూస్ సూర్య నడి కూడా మండలంలోని నార్లాపూర్ గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. ఆయన శనివారం ఆగ్రోస్ సేవా కేంద్రం ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ 20 మెట్రిక్ టన్నులు నార్లాపూర్ ఆగ్రోస్ సేవ కేంద్రంలో... నడికుడా గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 2 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందనియూరియా కావలసిన రైతులు ఆధార్ మరియు పట్టా పాస్ పుస్తకం సమర్పించి పొందగలరు అని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో మండలంలో పత్తి పంట 8500 ఎకరాలలో సాగు అవుతున్నది వరి నాట్లు ఇప్పటివరకు1200 ఎకరాలలో వేసినట్లు అంచనా ఉందన్నారు. పత్తి పంట 30-40 రోజుల శాఖీయ దశలో ఉన్నది కాబట్టి రైతు సోదరులు సాంప్రదాయ యూరియాకు బదులుగా ద్రవ రూపంలో ఉండే నానో యూరియాను పత్తిలో పిచికారి చేసుకోవలసిందిగా కోరారు. అనేక లాభాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు నానో యూరియా బాటిల్లను చూపించి ఈ విధంగా వాడాలని అవగాహన కల్పించారు.

ఆయిల్ ఫామ్ సాగు గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగుచేయదలచిన మండలంలోని రైతు సోదరులు పూర్తి వివరాలకు సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించవలసినదిగా కోరుచున్నాను.

నడికుడా మండలంలోని నార్లాపూర్ గ్రామంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జనగం ప్రదీప్, రైతులు పాల్గొనడం జరిగింది.

## నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తిలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం

పాలకుర్తి జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో బృందావన్ గార్డెన్స్ లో పాలకుర్తి మండల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో గెలవ బంధువులు పాల్గొని నూతన సభ్యత్వాలు పొంది మన సంఘాన్ని జనగామ జిల్లాలో అత్యంత బలోపితం చేయవలసిన అవసరం ఉందని వారు కోరారు. ఈ సభ్యత నమోదు ఇంచార్జ్ లుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఈసీ మెంబర్లు గుజ్జ గోపాలరావు, ఎన్నమనేని శ్రీనివాసరావు తోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరుకారున్నారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పాలకుర్తి మండల వెలమ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు

### బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర



నర్సంపేట జులై 19మేజర్ న్యూస్ సూర్యసీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా.నర్సంపేట నియోజవర్గం బిఆర్ఎస్వి కన్వీనర్ సదరం వినయ్,నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర గారు మాట్లాడుతూ.పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుత్తు ఈనాడు తెలంగాణ రాష్ట్రము యొక్క నీళ్లను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలని అన్నారు.చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని అన్నారు.చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గం. ఇంత వరకు స్కాలర్షిప్లు ఇవ్వలేదు. విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు. మరియు అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి రేవంత్ రెడ్డి.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే 15 వేలు, డిగ్రీ పాస్ అయితే 25 వేలు , పీజీ పాస్ అయితే లక్ష, ఏం ఫిల్, పిహెచ్డి పూర్తిచేస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాను ఘోరంగా మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.6 గారంటీలకు, 420 హామీలకు తూట్లు పొడిచి ఈనాడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మరియు బిజెపి ప్రభుత్వంతో అంటకాగుతూ ˊదవిని కాపాడుకుంటున్నటువంటి మోసకారి రేవంత్ రెడ్డి.తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్షల మంది విద్యార్థులతో రేవంత్ ప్రభుత్వంను ముట్టడిస్తాము అని హెచ్చరించారు. బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకొని తీరుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాణోత్ రాకేష్, పృధ్వి, హరీష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ మాదిరిగా ఎన్నికలు





పాలకుర్తి జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం గూడూరు ఉన్నత పాఠశాలలో క్లాస్ లీడర్ మరియు స్కూల్ స్టూడెంట్ లీడర్ కొరకు గాను విద్యార్థుల చేత మాదిరి ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఇందులో వివిధ క్లాసులకు సంబంధించి లీడర్లు మరియు మొత్తం పాఠశాలకు ఒక లీడర్ గాను అన్ని తరగతుల విద్యార్థుల చేత ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల మాదిరిగానే నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్ గా పదవ తరగతికి చెందిన ఆర్ సాంబరాజు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా చిక్కుడు శ్రీవాణి మరియు ఇతర పోలింగ్ అధికారులుగా ఎల్ చరణ్ ,బీ.జాన్, కే. శృతి అను విద్యార్థులు విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ ఆధ్వర్యంలో జరగగా ముఖ్య అతిథి గా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఏ ఏ పి సి చైర్మన్ రోడ్డ యాకలక్ష్మి, ఉపాధ్యాయులు రమేష్ బాబు, పద్మ, దయాకర్ రెడ్డి, నిర్మల, ఫాతిమా, చంద్రమోహన్ ,మధుకర్, యాకయ్య ,శ్రీనివాస్, రవీందర్, నజీమా, రోజా రాణి, సులోచన ,యాదగిరి విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొన్నారు .

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత






టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

దేవరుప్పుల జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల ండలంలోని పలు బాధిత కుటుంబాలను పార్టీ నాయకులతో కలిసి శనివారం సందర్శించి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా చౌడూరు సీతారాంపురం దేవరుప్పుల ధర్మపురం మల్యాతాండ గ్రామాలకు చెందిన పలు బాధిత కుటుంబాలను ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అధైర్య పడద్దని ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నల్ల శ్రీరాములు మాజీ మండల అధ్యక్షులు ఉప్పుల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య ఓడపల్లి పుల్లయ్య వంగ దశరథ వరిగెల రతన్ జీ పులిగిల్ల ఎల్లయ్య పోతిరెడ్డి లీనారెడ్డి గుగులోతు రాజేందర్ నరేందర్ బానోతు మహేందర్ ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ నాయకులు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎర్రబెల్లి రాఘవరావు.



పాలకుర్తి జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల మాజీ కో- ఆప్షన్ సభ్యుడు,చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ నజీర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫోరం అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ ల తండ్రి మహమ్మద్ యాకుబ్ (ఓడల యాకుబ్) శుక్రవారం సాయంత్రం మరణించాడు. విషయం తెలుసుకున్న కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు యాకుబ్ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. వారి వెంట,పాలకుర్తి మండల కాంగ్రెస్ ఇంచార్జ్ ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఎండీ మదర్,పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యకాంతారావు, శాతాపురం మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లోనే శ్రీనివాస్, తదితరులున్నారు.

# గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు.

## కేజీబీవీలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

తరిగొప్పుల జూలై 19 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంలోని కేజీబీవీలో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫార్మా టెక్నాలజీ గ్రూపులో ప్రవేశాల కోసం రేపు ( సోమవారం) స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారి సూచించారు మంచి రుచికరమైన భోజనంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యా బోధనతో పాటు మనిషికి ఉల్లాసం కలిగించే లాగా ఆటపాటలతో విద్య భోధన ఉంటుందని వారు తెలిపారు.

## జనగామ బతుకమ్మ కుంట న్యాణ్యత లేని పనులు





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి జులై19):-జనగామ బతుకమ్మ కుంటను పరిశీలించిన బిజెపి పట్టణాధ్యక్షుడు అనిల్ గౌడ్ నిన్న టీవీ9 లో ప్రసారమైన వీడియో చూసి కలెక్టర్ ఆధ్వర్యంలో నడుస్తున్న పనులకు నాణ్యత లోపించడం చాలా బాధాకరం అన్నారు పట్టణంలో అహ్లాదకరమైన వాతావరణం కోసం కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అట్టి పనులను పరిశీలించడం జరుగుతున్నది. ఇట్టి పనులను కలెక్టర్ లేని సమయంలో నాణ్యత లోపంతో పనులను చేయడం చాలా బాధాకరం అన్నారు దీన్ని వెంటనే పరిశీలించి కాంట్రాక్టర్ ను బ్లాక్లిస్టులో పెట్టి అతను పేమెంట్ చేసిన డబ్బులు రికవరీ చేయవలసిందిగా జనగామ పట్టణ ప్రజల ద్వారా బిజెపి డిమాండ్ చేస్తుంది. దీన్ని పట్టించుకోనిఎడల రేపు రాబోయే రోజుల్లో జనగామ పట్టణ ప్రజల తరఫున బిజెపి ఎప్పుడు కొట్లాడడం జరుగుతుంది అని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి తోకల హరీష్ బీజేపీ సీనియర్ నాయకులు ఉలిగిల్ల చంద్రయ్య గుజ్జిక రాజు తదితరులు పాల్గొన్నారు





### యూరియా కొరత డీలర్ల సృష్టి. అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జూలై 19 మేజర్ (న్యూస్ )సూర్యనర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని,రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు సహకార సంఘం,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు అల్ప సంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటన కోసం హడావుడి చేస్తున్నారని అన్నారు.రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని,అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు.

## గుంచ్చి దారుల జీవనోపాధి కాపాడండి....





### ముత్యాలమ్మ గుడి జంక్షన్ ఏర్పాటుపై పునరాలోచించండి... బి.అజయ్ సారధి రెడ్డి...

మహబూబాబాద్ జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురివిరోడ్ బంధం చెరువు దగ్గర గత 30 ఏళ్లుగా గుంచ్చి లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీ సిబ్బంది హుటాహుటిన ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గుంచ్చి దారులు మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ నీ కలిసి సమస్యను వివరించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత 30 ఇరవై ఏళ్లుగా గుంచ్చి లు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. వారి జీవనోపాధిని కాపాడాలని కమిషనర్ ని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా తమ యొక్క జీవనాన్ని కొనసాగిస్తున్నారని, చిన్న బతుకుల మీద దెబ్బకొట్టొద్దని ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి కుటుంబాలను రోడ్డుమీద పడేయొద్దని కమిషనర్ కు విన్నవించారు. స్పందించిన కమిషనర్ సమస్యను తెలుసుకొని చిరు వ్యాపారస్తులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి గుడి సెంటర్ వద్ద జంక్షన్ పై పునరాలోచించాలని కమిషనర్ ని కోరారు. ఆ ప్రాంతంలో నిత్యం కార్యక్రమాలు జరుగుతుంటాయని జిల్లా కోర్టు సమయాదాయం, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల స్తూపం, ముత్యాలమ్మ తల్లి గుడి ఉన్నందున ఆ ప్రాంతంలో నిత్యం కార్యక్రమాలు జరుగుతుంటాయని వేలాదిమంది ఆ ప్రాంతం నుండే రాకపోకలు కొనసాగిస్తున్న వేళ ఆ ప్రాంతంలో జంక్షన్ పై పునరాలోచించి, యధావిధిగా కొనసాగించాలని కమిషనర్ ని బి అజయ్ సారధి రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కోటి, సురేష్,రవి,సర్వేష్,గోపాల్, సైదులు,వెంకన్న,రఘు, ఫక్రుద్దీన్,సుమన్,రవి, వీరభద్రం, మహేష్,ఉపేందర్,నవీన్, నాగరాజు,రామకృష్ణ, రాంబాయి,సుమన్,ప్రభాకర్, గోపి,వంగూరి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## రాజు అంతిమయాత్రలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

### -సౌరం రాజు మృతి పై గ్రామస్తుల కంటనీరు



ఎనుమాముల, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య,కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఎంజీఎం లో చికిత్స పొందుతున్న బిజెపి నాయకుడు సౌరం రాజు (39) శనివారం మృతి చెందగా, విషయం తెలిసిన వివిధ పార్టీల నాయకులు ఏనుమాముల చేరుకొని రాజు పార్దివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం రాజు అంతిమయాత్రలో పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎల్లావుల కుమార్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ,తెలంగాణ ఉద్యమకారుడు కేతిరి రాజశేఖర్, సౌరం అభిలాష్,పసులాది మల్లయ్య, జంగాల పెళ్లి రాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం





### గులాబీ జెండా ఎగరేద్దాం
### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
### ఉగ్రూతలతో కార్యకర్తల సమావేశం
### ఫుల్ జోష్ లో బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

ఆత్మకూరు, జూలై 19, మేజర్ న్యూస్ సూర్య,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ గ్రామ శివారులోని జీఆర్ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు , దామెర మండలాల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూఅబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త క సైనికుడిలా పని చేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఎన్నికల్లో అభ్యర్థులు దొరకడంలేదని,ఇతర పార్టీల నుండి అభ్యర్థుల కోసం వెతుకులాట మొదలు పెట్టారని అన్నారు. పార్టీ మారకుంటే అక్రమ కేసులు పెట్టి భయబ్రా%శీ%తులకు గురుచేస్తుస్తున్నారని మండిపడ్డారు. మీ అక్రమకేసులకు, బెదిరింపులకు భయపడే వారు ఎవరులేరిక్కడ అని హెచ్చరించారు.కెసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటా వివరించాలని, ఇరువై నెలల పాలన లో కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. రిజర్వేషన్ల పేరిట బీసీలకు ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు.పార్లమెంట్‌లో కొట్లాడాల్సింది పోయి గవర్నర్‌కు ఆర్డినెన్స్‌ను పంపి చేతులు దులుపుకొన్నదని మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి కక్షసాధింపు రాజకీయాలు మానుకొని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు..కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లు రాజకీయాలకు అతీతంగా పరిపాలన కొనసాగించారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 20నెలల్లో పథకాల అమలులో విఫలమైందన్నారు. 50 సార్లు డిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఏం సాధించారో,ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి.రైతులకు కనీసం ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం ఇది.వ్యవసాయ రంగాన్ని ఆగంచేసి రైతులను నిండా ముంచింది ఈ ప్రభుత్వం.దేశానికే తలమానికంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు చేసి వ్యవసాయానికి సాగునీరు అందివ్వలేదు. రైతుభీమ రాం.. రాం..రైతుబంధు ఎగ్గొట్టే..కల్యాణలక్ష్మి తులం బంగారం ఇవ్వాళే..వరికి పంటకు బోనస్ బోగసే..మహాలక్ష్మి పథకానికి మంగళం..విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదని విమర్శించారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే,అప్పటి వరకు కార్యకర్తలు సమన్వయంతో ఉండాలన్నారు. మీకు అండగా మీ కష్టసుఖాల్లో నేను ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు,దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ క్రీడా సంబరాలు"...





జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి. జులై 19):-జనగామ జిల్లా కేంద్రం, మినీ స్టేడియంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ తెలంగాణ క్రీడ సంబరాల పేరుతో క్రీడా పోటీలను మంగళంపల్లి రాజు అధ్యక్షతన ప్రారంభించింది. శనివారం వాలీబాల్ మరియు త్రో బాల్ పోటీలు నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జనగామ ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి. డాక్టర్ ప్రీతి. దయాల్ ప్రారంభించి క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదిగి జీవితంలో గొప్ప లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు మరియు పాఠశాల విద్యార్థులు సమయం ఉన్నప్పుడు సెల్ ఫోన్లను పక్కకు పెట్టి క్రీడలకు క్రీడలకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు. 8 పాఠశాలల విద్యార్థులు పాల్గొని మొదటి విభాగంలో వాలీబాల్ లో సెయింట్ మేరీస్ హై స్కూల్ మరియు త్రోబాల్లో స్కాలర్స్ హై స్కూల్ విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ నాయకులు సుభాష్ ఓయు జెఏసి నాయకులు కరుణాకర్ బిఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ నల్ల రాహుల్ సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు తుంగ కౌశిక్ బిట్ల చిన్న మునిగే సురేష్ నరసింహ భాస్కర్ శరత్ ప్రవీణ్ రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు..

## ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి...



స్టేషన్ ఘనపూర్, జులై 19,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామ రైల్వే గేటు సమీపాన గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు.శనివారం స్థానిక సీఐ వేణు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు దాదాపు 50 సంవత్సరాల లోపు ఉన్నాడని, ఊదా రంగు(పర్పుల్ కలర్) టీ షర్ట్,బ్లూ జీన్స్ పాయింట్ ధరించి ఉన్నాడని తెలిపారు.మృతునికి సంబదించిన వారు ఎవరైనా ఉంటే స్టేషన్ ఘనపూర్ పోలీసు స్టేషన్ లో సంప్రదించాలని సీఐ తెలియజేశారు.

## డ్రగ్స్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి - డాక్టర్ కే.పట్టాభి రామారావు




హనుమకొండ, జులై 19 మేజర్ న్యూస్ (సూర్య)మాదక ద్రవ్యాలు,మత్తు మందులకు అలవాటుపడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ కే.పట్టాభి రామారావు అన్నారు.శనివారంకాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హన్మకొండ లో యాంటీ డ్రగ్ కమిటీ,జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో వరంగల్ జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా,ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ కే.పట్టాభి రామారావు,డి.ఎస్.పి సైదులు యాంటీ నార్కోటిక్ బ్యూరో వరంగల్ ఏరియా క్షమా దేశ్ పాండే సెక్రెటరీ జిల్లా న్యాయ సేవ సంస్థ హనుమకొండ రవీందర్ ఇన్స్పెక్టర్ యాంటీ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ వరంగల్ హాజరై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్,ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,విద్యార్థిని విద్యర్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు.ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి డాక్టర్ కే.పట్టాభి రామారావు మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని,డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడకానికి అలవాటైతే జీవితం పూర్తిగా పాడైపోతుందని చట్టపరంగా శిక్షలు కఠినంగా ఉంటాయని, కనీసం ఆరు నెలలకు తగ్గకుండా రిమాండ్ పంపియాల్సి ఉంటుందని హెచ్చరించారు.సింథటిక్ డ్రగ్స్ లో ఇల్లీగల్ డ్రగ్స్ వాడకము నిషేధమని తెలిపారు.డ్రగ్స్ విషయంలో పోలీస్ శాఖ, న్యాయశాఖ కఠినంగా ఉంటాయని సూచించారు.తదనంతరం నార్కోటిక్ బ్యూరో వరంగల్ ఏరియా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి సైదులు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జి శశికాంత్,సభ్యులు డాక్టర్ ఎం సమత, డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ గన్ సింగ్ మరియు యాంటీ డ్రగ్ కమిటీ విద్యార్థి విభాగపు సభ్యుడైన ఏ గుణవర్ధన్, బి ప్రత్యూష, స్థానిక ఎక్సైజ్ ఎస్సై చందు వెంకన్న మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజినీలత, డాక్టర్ ఇందిరా, డాక్టర్ సీతారాం, డాక్టర్ సంధ్యారాణి స్టాఫ్ సెక్రటరీ రవికుమార్ జే చిన్న మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 57మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన జనగామ పోలీసులు








### మొబైల్ ఫోన్ తప్పిపోగానే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి
### వరంగల్ కమిషనరేట్ వేస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జులై 19):-జనగామ జిల్లా కేంద్రంలో ఏసిపి ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ జనగామ జిల్లాలో పోగొట్టుకున్న 57 మంది బాధితులకు మొబైల్ ఫోన్లను రికవర్ చేసి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిసిపి మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి మీ సేవలో చలాన్, కట్టాలని అన్నారు, ఒకవేళ పోగొట్టుకున్న వ్యక్తులకు పరిజ్ఞానం లేని ఎడల ఎలా నమోదు చేయాలని ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక పోలీస్ అధికారి నీ సి ఈ ఐ ఆర్ పోర్టల్ బాధ్యత అధికారిగా నియమించడం జరిగినది అని, పోర్టల్ లో వివరాలు అన్ని గోప్యంగా ఉంచబడతాయని దీనివల్ల కోల్పోయిన సెల్ ఫోను తిరిగి పొందే అవకాశం ఎక్కువ ఉంటుందని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోగొట్టుకున్న మొబైల్ కు దాదాపు రికవరీ కోసం మా వంతు కృషి చేస్తామని అన్నారు. మొబైల్ రికవరీ చేసుకున్న బాధితులు పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఏసీపీ పండరి చేతన్ నితిన్ ,సీఐ దామోదర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, అన్ని మండలాల పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

### దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం పల్లా వేణు మాధవరెడ్డి. .టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో వాల్య తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, నోట్ బుక్స్, పంపిణీ మరియు అతిథి భోజనం.




దంతాలపల్లి జూలై19( సూర్య న్యూస్) మండలం వాల్య తండా ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పి లక్ష్మీ నరసింహారావు గారి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ గారి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు 6000 విలువగల టై , బెల్టు, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పి వేణుమాధవరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పల్లా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ గారి ఆర్థిక సహకారంతో టై, బెల్ట్, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. అటు తర్వాత విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. టీచర్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని, విద్యార్థులకు సామాగ్రి అందించిన చింతల సురేష్ మానస గారిని అభినందించడం జరిగింది . పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ భడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియాంక మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా పాఠశాల విద్యార్థులకు టై బెల్టు నోటుబుక్స్ అతిథి భోజనం అందించడం అభినందనీయమని టీచర్స్ క్లబ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చింతల మానస మాట్లాడుతూ తన పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయపెల్లి యాకయ్య, బిరుశెట్టి గూడెం ప్రధానోపాధ్యాయులు డి నగేష్, ఉపాధ్యాయులు బి.విజయ్, అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు